మంగళవారం 21 జనవరి 2025

తెలంగాణ గీతం

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 71 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

విలేకరులు కావలెను

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834

సర్వే ఆధారంగానే

రేషన్ కార్డులు

- రేషన్ కార్డుల పంపిణీ కులగణన సర్వే ఆధారంగా జారీ చేయనున్నారు.
- ఇళ్లకు వచ్చి యజమానులు చెప్పిన వివరాల ఆధారంగానే నమోదు చేసుకుని సర్వే సిబ్బంది వెళ్లారు
- అయితే ఇది ఖచ్చితమైన సమాచారం అనేది మాత్రం క్లారిటీ లేదు.
- ప్రభుత్వ పథకాలు తమకు అందవన్న భయంతోనే ప్రజలు తమ ఆస్తుల విషయాన్ని బయటపెట్టలేదని కూడా వార్తలు వచ్చాయి.
- రేషన్ కార్డుల జారీకి కులగణన సర్వే ప్రాతిపదిక కాకూడదు
- ఆదాయ పరిమితితో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించడానికి అనేక మార్గాలున్నాయి.

హైదరాబాద్

రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కులగణన సర్వే ఆధారంగా జారీ చేయనున్నారు. అయితే కులగణనలో ఖచ్చితత్వం ఎంత? అన్న దానిపైనే ఇప్పుడు అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇళ్లకు వచ్చి యజమానులు చెప్పిన వివరాల ఆధారంగానే నమోదు చేసుకుని సర్వే సిబ్బంది వెళ్లారు. అయితే ఇది ఖచ్చితమైన సమాచారం అనేది మాత్రం క్లారిటీ లేదు. కొందరు పొలాలు, ఆస్తులను దాచి ఉంచారన్న కామెంట్స్ కూడా వినిపించాయి. ప్రభుత్వ పథకాలు తమకు అందవన్న భయంతోనే ప్రజలు తమ ఆస్తుల విషయాన్ని బయటపెట్టలేదని కూడా వార్తలు వచ్చాయి. అదే సమయంలో సిబ్బంది కూడా తూతూమంత్రంగా చేసిన ఈ సర్వే ప్రాతిపదికన రేషన్ కార్డులు మంజూరు చేస్తే ఎలా? అన్న ప్రశ్న కూడా తలెత్తుతుంది. కులగణన లో అనేక ప్రశ్నలు వేశారు. యాభైకి పైగా ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడంలో సర్వే సిబ్బంది యాంత్రికంగానే వ్యవహరించారు. కనీసం వారి ఆదాయం గురించి కూడా ఆరా తీయలేదు. దీనివల్ల అనర్హులు ఎక్కువ మంది తెలుపు రంగు రేషన్ కార్డులు పొందే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. రేషన్ కార్డుల జారీకి కులగణన సర్వే ప్రాతిపదిక కాకూడదు. దానికి నిబంధనలు వేరుగా ఉంటాయి. ఆదాయ పరిమితితో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించడానికి అనేక మార్గాలున్నాయి. ఇప్పుడు తెలంగాణ జరిగిన కులగణన వల్ల ఖచ్చితమైన సమాచారం వచ్చిందన్న నమ్మకం ఎవరికీ లేదు. మరి దాని ప్రాతిపదికన ఎలా రేషన్ కార్డులు మంజూరు చేస్తారన్న ప్రశ్నకు పాలకుల వద్ద సమాధానం లేదు.పాత రేషన్ కార్డులను కూడా తొలగించే ప్రసక్తి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈనెల 26 నుంచి తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ జరగనుంది. రేషన్‌కార్డుల ఫైనల్ లిస్ట్ ను దాదాపు అధికారులు సిద్ధం చేశారు. కులగణన సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. కొత్తగా ఆరున్నర లక్షల రేషన్‌కార్డులు ప్రభుత్వం జారీ చేసే అవకాశముందని కూడా చెబుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తులను కూడా గ్రామసభలో నిర్ధారించి రేషన్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకుందని చెబుతున్నారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కూడా ప్రకటన చేసింది. - మిగతా3లో

రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధ్యయన కమిటీ

- రెండు వారాల పాటు అన్ని జిల్లాల్లో పర్యటన
- రైతన్నలను, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దిక్కులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా
- క్షేత్రస్థాయిలో సన్న, చిన్న, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటాం
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 9 మంది సభ్యులు గల ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భర - మిగతా3లో

ప్రపంచ దేశాలు రాష్ట్రం వైపు తలెత్తి చూసే

సమయం ఆసన్నమైంది

- సింగపూర్ మీట్ అండ్ గ్రీట్‌లో సీఎం రేవంత్
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణలో పలు రంగాలలో చేస్తున్న అభివృద్ధిని వివరించిన సీఎం
- విదేశాలలో నివసిస్తున్న తెలంగాణ, తెలుగు ప్రజల సహాయ సహకారాలు ఉండాలి

హైదరాబాద్

తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం సింగపూర్‌లోని వన్ వరల్డ్ ఇంటర్నే షనల్ స్కూల్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి విచ్చేశారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ రోహిణ్ కుమార్ రెడ్డి, - మిగతా3లో

సుప్రీంకోర్టులో రాహుల్‌కు బిగ్ రిలీఫ్

- అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలపై పరువునష్టం కేసు
- పరువునష్టం కేసు వేసిన బీజేపీ కార్యకర్త
- బాధిత వ్యక్తి మాత్రమే పరువునష్టం కేసు వేయగలరన్న రాహుల్ తరపు న్యాయవాది

జ్యూరిచ్‌లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు

- రాష్ట్ర అభివృద్ధిపై చర్చ
- ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనున్న ఇద్దరు ముఖ్యమంత్రులు

దావోస్

దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ ఎయిర్‌పోర్టులో కలుసుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడ కాసేపు మాట్లాడుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ఇద్దరు ముఖ్యమంత్రులు కాసేపు చర్చించుకున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అక్కడి ప్రవాస తెలుగు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈనెల 23 వరకు రేవంత్ రెడ్డి దావోస్?లో పర్యటించనున్నారు. దేశ, విదేశాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తలతో తెలంగాణ రైజింగ్ బృందం చర్చించనుంది. మరోవైపు జ్యూరిచ్ పర్యటనలో - మిగతా3లో

ఇండియాలో ఇన్ని దీవులు ఉన్నాయా?

- ఈ ఐలాండ్స్? చూశారా?
- దీవులు అనగానే మనకు గుర్తొచ్చేది విదేశాలే...
- ఆకట్టుకునే బీచ్ లతో, అందమైన ప్రకృతితో పర్యాటకంగా అవి ఫేమస్
- మన దేశంలోనూ వేల కొద్దీ దీవులు ఉన్నాయి తెలుసా?

ఇండియాలో ఇన్ని దీవులు ఉన్నాయా?

మనకు దీవులు అనగానే విదేశాలు, విదేశాల్లోని ఐలాండ్స్ గుర్తొస్తుంటాయి. చాలా మంది మాల్దీవులు, మరో దేశం అంటూ దీవుల్లో పర్యటించేందుకు వెళుతూ ఉంటారు. మరి మన దేశంలోనూ పెద్ద సంఖ్యలో దీవులు ఉన్నాయి తెలుసా? ఈ మధ్య ఫేమస్ అయిన లక్ష దీవుల గురించి చాలా మందికి తెలిసి ఉంటుంది. కానీ తెలియని దీవులు మరెన్నో ఉన్నాయి.

మూడు సముద్ర ప్రాంతాల్లో కలిపి...

మన దేశం చుట్టూ ఆవరించి ఉన్న బంగాళాఖాతం, హిందూ మహా సముద్రం, అరేబియా సముద్ర ప్రాంతాల్లో కలిపి... మన దేశానికి మొత్తం 1,382 దీవులు ఉన్నాయి. ఇవన్నీ ఓ మోస్తరు పరిమాణంలో ఉన్నవే. బాగా చిన్నగా ఉండే దీవులు మరెన్నో ఉన్నాయి. ముఖ్యంగా అరేబియా సముద్రంలోని లక్ష దీవులు, బంగాళాఖాతంలోని అండమాన్%-%నికోబార్ దీవులు పేరెన్నికగన్నాయి.

అటు ప్రకృతి... ఇటు సౌకర్యం

అండమాన్ నికోబార్ దీవులు విభిన్న పర్యావరణ వ్యవస్థలకు, ప్రకృతి సౌందర్యానికి నిలయం. ఈ గ్రూప్ లో 572 దీవులు ఉన్నాయి. అందులో 38 దీవుల్లో మాత్రమే మనుషుల సంచారం ఉంది. మరికొన్నింటిలో పురాతన ఆదిమ జాతి వాళ్లు నివసిస్తున్నారు. మిగతావన్నీ మానవ సంచారం ఏ మాత్రం లేనివే. అండమాన్, నికోబార్ దీవుల్లో కొన్నింటిలో మాత్రమే సరిపడా సదుపాయాలు ఉన్నాయి.

మరోవైపు లక్షదీవులు పగడపు దిబ్బలు, అద్భుతమైన బీచ్ లు, సముద్ర వింతలకు నెలవు. వీటిలో పర్యాటకులకు అవసరమైన సదుపాయాలు ఎన్నో ఉన్నాయి. ఇది మొత్తంగా 36 దీవుల సముదాయం.

సముద్ర తీరం వెంట దీవులతో...

భారత దేశానికి ఉన్న సముద్ర తీరం పొడవునా భూభాగానికి సమీపంలో పెద్ద సంఖ్యలో దీవులు ఉన్నాయి. అందులో చాలా వరకు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చెందాయి. పశ్చిమాన గుజరాత్ నుంచి మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వరకు రాష్ట్రాల తీరం వెంట పదుల కొద్దీ దీవులు ఉన్నాయి. ఇవి కాకుండా నదుల మధ్య, భారీ నీటి వనరుల మధ్య ఉన్న దీవులు అదనం.

ఆప్‌కు కాంగ్రెస్ టెన్షన్

న్యూఢిల్లీ : ఢిల్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీని కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ వ్యూహం అంతా ఆప్ బలమైన ఫ్రంట్ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఢిల్లీలో బలమైన అభ్యర్థులను నిలబెట్టడంతో పాటు, కాంగ్రెస్ దళిత, ముస్లిం ఫార్ములాపై ముందుకు సాగుతోంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను త్రిముఖ పోటీగా మార్చడానికి కాంగ్రెస్ అన్ని ప్రయత్నాలను చేసింది. ఒక వైపు పార్టీ ఎన్నికల యుద్ధంలో అన్ని పెద్ద లీడర్లను నిలబెట్టింది. పార్టీ పెద్దలు కూడా ప్రచారంలో జోరుగా పాల్గొంటున్నారు. గత కొన్నాళ్లుగా కోల్పోయిన ఓటు బ్యాంకును తిరిగి పొందడానికి కాంగ్రెస్ శతవిధాలా ప్రయత్నిస్తోంది. 2013 కి ముందు కాంగ్రెస్ కు ఉన్న ఓటు బ్యాంకును ఆమ్ ఆద్మీ పార్టీ కైవసం చేసుకుంది కాంగ్రెస్ ఇప్పుడు స్ట్రాంగ్ గా రీఎంట్రీ ఇస్తే.. అది అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీకి హాని కలిగించవచ్చు. ఈ వాదనలతో పాటు రాజకీయ వర్గాల్లో రెండు ప్రశ్నలు ఉన్నాయి. మొదటిది, కాంగ్రెస్ తన కోల్పోయిన మద్దతును తిరిగి పొందగలదా.. రెండవది, ఆప్‌(ను ఇబ్బందుల్లో పడేయాలంటే కాంగ్రెస్ ఎన్ని ఓట్లను దక్కించుకోవాల్సి ఉంటుందిఢిల్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీని కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ వ్యూహం అంతా ఆప్ బలమైన ఫ్రంట్ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఢిల్లీలో బలమైన అభ్యర్థులను నిలబెట్టడంతో పాటు, కాంగ్రెస్ దళిత, ముస్లిం ఫార్ములాపై ముందుకు సాగుతోంది. ఆప్‌లోని ముగ్గురు అగ్ర నాయకులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ కూడా ఒక వ్యూహాన్ని రూపొందించింది. ఇది కాకుండా, పార్టీకి చెందిన ముగ్గురు పెద్ద నాయకులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలోకి దూకనున్నారు. న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ స్వయంగా ప్రచారం చేస్తారు. రాహుల్ గాంధీ కూడా 3 రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. దీని ద్వారా కాంగ్రెస్ దాదాపు 20 సీట్లను గెలుచుకోవాలని చూస్తోంది.ఢిల్లీలో కాంగ్రెస్ కు ఎన్ని ఓట్లు వస్తాయి. అది ఆప్ పనితీరుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందా అనేది పెద్ద ప్రశ్న. దీన్ని 3 పాయింట్లలో అర్థం చేసుకుందాం?

1. ఢిల్లీలో బిజెపికి వచ్చిన ఓట్లు

ఈ డీలిమిటేషన్‌తోనే 2008 ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 57 లక్షల ఓట్లు పోలయ్యాయి. అందులో భారతీయ జనతా పార్టీకి 22.4 లక్షల ఓట్లు వచ్చాయి. శాతం పరంగా చూస్తే, ఈ ఎన్నికల్లో బిజెపికి 36.34 శాతం ఓట్లు వచ్చాయి. 2013లో ఢిల్లీలో దాదాపు 78 లక్షల ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో బిజెపికి 33.3 శాతం ఓట్లు వచ్చాయి. సంఖ్యాపరంగా చూస్తే, బిజెపికి దాదాపు 26 లక్షల ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ 31 స్థానాలు గెలుచుకుంది. ఇది 2008లో 23 కంటే 8 ఎక్కువ. 2015లో బిజెపి(ఃఏఖ) సీట్లు 31 నుండి 3కి తగ్గాయి.. కానీ బిజెపి ఓట్లలో పెద్దగా తగ్గుదల లేదు. 2015లో దాదాపు 85 లక్షల ఓట్లు పోలయ్యాయి. అందులో బిజెపికి 32 శాతం అంటే 29 లక్షల ఓట్లు వచ్చాయి. 2020లో బిజెపి సీట్లు 3 నుండి 8కి పెరిగాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 90 లక్షల ఓట్లు పోలయ్యాయి. బిజెపి కూటమికి 37 వేల ఓట్లు వచ్చాయి. గత 4 ఎన్నికల ట్రాక్ రికార్డ్‌ను పరిశీలిస్తే, బిజెపి ఓట్ల సంఖ్యలో పెద్దగా మార్పు రాలేదు. పైగా బీజేపీ ఓట్ల సంఖ్య పెరిగింది.

2. ఆప్, కాంగ్రెస్ పొందిన ఓట్లు

2013లో ఆమ్ ఆద్మీ పార్టీ 28 సీట్లు గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో ఆప్ దాదాపు 23 లక్షల ఓట్లను సాధించింది. 8 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ కు 19 లక్షల ఓట్లు వచ్చాయి. 2008లో కాంగ్రెస్ కు 24 లక్షల ఓట్లు వచ్చాయి. 2015 ఎన్నికల్లో ఆప్ సీట్లు 28 నుంచి 67కి పెరిగాయి. కాంగ్రెస్ సీట్లు 8 నుండి సున్నాకి తగ్గాయి. ఈ ఎన్నికల్లో ఆప్ కు 48.7 లక్షల ఓట్లు రాగా, కాంగ్రెస్ కు 8.5 లక్షల ఓట్లు వచ్చాయి. 2020లో ఆప్ సీట్లు 67 నుండి 62కి తగ్గాయి. అయితే, కాంగ్రెస్ సున్నా సీట్లు వచ్చినా ఎటువంటి తేడా రాలేదు. 2020లో కాంగ్రెస్‌కు 2 లక్షల ఓట్లు రాగా, ఆప్‌కు 49 లక్షల ఓట్లు వచ్చాయి. గత 3 ఎన్నికల డేటాను మనం పరిశీలిస్తే, కాంగ్రెస్ ఓట్లు సులభంగా ఆప్ వైపు మళ్లాయి.

3. అందరి దృష్టి ఈసారి ఎన్నికల మీదే

ఎన్నికల సంఘం ప్రకారం.. ఈసారి ఢిల్లీలో మొత్తం 1.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారు ఫిబ్రవరి 5న ఎమ్మెల్యేలను, ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి ఓటు వేస్తారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీలో దాదాపు కోటి ఓట్లు పోలవుతాయని నిపుణులు భావిస్తున్నారు. ఓట్ల శాతం దాదాపు 70 ఉండవచ్చు. కాంగ్రెస్ 10 లక్షలకు పైగా ఓట్లను పొందడంలో విజయవంతమైతే, ఎన్నికల్లో ఆప్ కష్టాలు పెరుగుతాయి. 2020లో ఆప్, బిజెపి ఓట్ల మధ్య అంతరం 12 లక్షలు. 2025 ఎన్నికల యుద్ధంలో ఈ అంతరాన్ని తగ్గించడానికి బిజెపి కూడా బలమైన ఫ్రంట్‌ను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ 2013లో లాగా 19 లక్షల ఓట్లు పొందగలిగితేనే, అది ఆప్ రాజకీయ ఆరోగ్యంపై ఏదైనా ప్రభావం చూపుతుంది, లేకుంటే కాంగ్రెస్ ఢిల్లీలో ఓటు కొట్టే పార్టీగా మిగిలిపోతుంది. శాతం పరంగా చూస్తే, ఇది దాదాపు 10-12 శాతం ఉంటుంది. ప్రస్తుతం ఢిల్లీలో కాంగ్రెస్ కు 4 శాతం ఓట్లు ఉన్నాయి.

కార్యదర్శి కోసం ముగ్గురు కామేడ్స్ పోటీ

నల్గొండ : రాష్ట్ర పార్టీ కార్యదర్శి కోసం..సీపీఎం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. వరుసగా మూడు టర్మ్‌లుగా రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు తమ్మినేని వీరభద్రం. పార్టీ నిబంధనల ప్రకారం ఆయనకు మరోసారి కార్యదర్శి అయ్యే అవకాశం లేదు. దీంతో పార్టీలో చాలామంది నేతలు రాష్ట్ర కార్యదర్శి సీటుపై కన్నేశారు. దీంతో ఈసారి సీపీఎం పార్టీ రథసారధి ఎవరనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఎప్పుడూ లేని విధంగా జిల్లా కార్యదర్శుల ఎన్నిక కూడా రసవత్తరంగా సాగింది. దీంతో సీపీఎం స్టేట్ సెక్రటరీ రేసు మరింత ఉత్కంఠ రేపుతోంది.త్వరలో సీపీఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డిలో జరగనున్నాయి. రాష్ట్ర మహాసభల చివరిరోజు రాష్ట్ర కొత్త సారధిని ఎన్నుకుంటారు. ప్రతి మూడేళ్లకోసారి సీపీఎం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తారు. ఆ సభల ద్వారానే రాష్ట్ర కార్యదర్శిని పార్టీ ప్రతినిధులు ఎన్నుకుంటారు. ఒక వ్యక్తి పార్టీ కార్యదర్శి పదవికి మూడు టర్మ్‌ల కంటే ఎక్కువ కాలం ఉండకూడదనే రూల్ సీపీఎం పార్టీ ఉంది.గ్రామ కార్యదర్శి నుంచి జాతీయ కార్యదర్శి వరకు మూడుసార్లు మాత్రమే కార్యదర్శి పదవిలో ఉండాలి. ప్రస్తుతం తెలంగాణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని వీరభద్రం ఉన్నారు. పార్టీ నియమం ప్రకారం తమ్మినేని టర్మ్ ముగియడంతో రాష్ట్ర కార్యదర్శి ఎవరు అవుతారనే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అనారోగ్యానికి గురి అయ్యారు. అప్పటి నుంచి ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎస్.వీరయ్య పార్టీ కార్యాలయ బాధ్యతలు చూస్తున్నారు. కొత్త కార్యదర్శి రేసులో పార్టీ సీనియర్ నేతలు ఎస్.వీరయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన పోతినేని సుదర్శన్ పోటీ పడుతున్నారు. ఈసారి రాష్ట్ర కార్యదర్శి పదవి పై ఖమ్మం, నల్గొండ జిల్లా నాయకులు ఆశలు పెట్టుకున్నారు.ముఖ్యంగా నల్గొండ జిల్లా నేతలు ఈసారి తమకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారట. పార్టీ నిర్మాణంలో తమ జిల్లా పాత్ర ఉందని పార్టీ పదవుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఈసారి చాన్స్ ఇవ్వాలని పట్టుబడుతున్నారట. అయితే ఈ సారి జిల్లా కార్యదర్శుల ఎన్నిక రసవత్తరంగా సాగింది చాలా జిల్లాల్లో జిల్లా కార్యదర్శి ఎన్నిక కోసం ఓటింగ్ వరకు వెళ్లింది. మరి రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక కూడా ఏకగ్రీవ అవుతుందా.? లేక ఇద్దరు ముగ్గురు నేతలు పోటీ ఉంటే ఓటింగ్ జరుగుతందా అనేది ఆసక్తికరంగా మారింది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పదవి ఎవరికి దక్కబోతుందనేది చూడాలి మరి.

చారిత్రాత్మక మైన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి : డిసిసి ఉపాధ్యక్షుడు

మందుగుల బాలకృష్ణ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల ద్వారా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి అపోహలకు గురికాకుండా అర్హులైన పేదలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇట్టి సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకొవాలని సమావేశంలో చెప్పడం జరిగింది ఇప్పుడు కొత్త రేషన్ కార్డులో పేర్లు రానివాళ్లు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని. ప్రభుత్వం మంత్రులు పదేపదే చెప్పుచున్నారని ముఖ్యమంత్రి గౌరవ శ్రీ వెనుముల రేవంత్ రెడ్డి గారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశాలను పాటిస్తూ దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలు గ్రామ సభల ద్వారా ఈ నాలుగు గ్యారెంటీ పథకాలను లబ్ధి పొందాలని అధికారులకు సహకరిస్తూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు దీన్ని ప్రజలు గమనించి అర్థము చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరనైనది.సంక్షేమ పథకాల లో లబ్ధిదారుల లిస్టులో పేర్లు రానివారు ఈ నాలుగు గ్యారెంటీలకు గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించిందని ప్రజలు రైతులు గమనించి దరఖాస్తు చేసుకోవాలని పత్రికాముఖంగా మీకు తెలియపరుస్తున్నాము. అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రభుత్వ అధికారుల దగ్గరికి వెళ్లి గ్యారెంటీ పథకాలను పొందే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జెక్కిడి బాల్రెడ్డి కిసాన్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు వడ్త్యా జగ్రం పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ మాజీ సర్పంచ్ సరిపల్లి సత్యనారాయణ ఈద శంకరయ్య రేవనపల్లి బిక్షపతి వడ్త్య రాజు మహేశ్వరం విగ్నేశ్వర్ ఉప్పల రాజయ్య రాస మల్ల గాలయ్య మెంగా యాదయ్య ఎండి ముత్తుజ తదితరులు పాల్గొన్నారు.

మహాకుంభ్‌లో మళ్లీ మంటలు

ప్రయాగ్‌రాజ్: మహాకుంభ్ మేళాలో మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సెక్టార్ 16లోని కిన్నర్ అఖారా క్యాంపులో సోమవారంనాడు మంటలు చెలరేగాయి. అయితే వెంటనే ఆ మంటలను ఆర్పివేయడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీనికి ముందు రోజే ఆదివారంనాడు మహాకుంభ్‌మేళాలోని సెక్టార్ 19లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పలు సిలెండర్లు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి 18 టెంట్లు అగ్నికి ఆహుతయ్యాయి. అయితే ఎలాంటి ప్రాణనష్టం చోటుచేసుకోలేదు. కాగా, సోమవారం మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో కిన్నర్ అఖారా క్యాంప్ నుంచి పొగలు రావడంతో అన్న క్షేత్ర ఫైర్ స్టేషన్ వద్దనున్న సిబ్బంది వెంటనే గమనించి కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో అగ్నిమాపక శకటాలలతో పాటు పెట్రోలింగ్ సిబ్బంది క్షణాల్లో అక్కడకు చేరుకున్నారు. అయితే అప్పటికే అక్కడున్న కొందరు నీళ్లు, ఇసుక చల్లి మంటలను ఆర్పేశారు. శ్రీ హరి దివ్య సాధనా పీఠ్ క్యాంపు వద్ద ఒక చిన్న టెంట్ మంటల్లో చిక్కుకుందని, అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు.

కోర్టు తీర్పు పట్ల సంతృప్తి చెందలేదు.. సంజయ్‌కు జైలు శిక్షపై మమతా బెనర్జీ స్పందన

కోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కు సీబీఐ కోర్టు జీవిత ఖైదు విధించింది. సీఎం మమతా బెనర్జీ దీనిపై స్పందించారు. సంజయ్ రాయ్‌కు కోర్టు విధించిన శిక్ష పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో ఆమె మాట్లాడారు. 'నేను సంతృప్తి చెందలేదు. మనమంతా మరణశిక్షను డిమాండ్ చేశాం. కానీ కోర్టు మరణించే వరకు జీవిత ఖైదు విధించింది' అని అన్నారు. కాగా, గత ఏడాది ఆగస్ట్ 9న ఆర్జీ కర్ ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారం కేసు దర్యాప్తును కోల్‌కతా పోలీసుల నుంచి బలవంతంగా తీసుకున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు. ఒకవేళ కోల్‌కతా పోలీసులు ఈ కేసు దర్యాప్తును కొనసాగించి ఉంటే నిందితుడికి మరణశిక్ష నిర్ధారించేవారని అన్నారు. మరోవైపు సీబీఐ దర్యాప్తును మమతా బెనర్జీ ప్రశ్నించారు. 'వారు (సీబీఐ) దర్యాప్తు ఎలా నిర్వహించారో మాకు తెలియదు. రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేసిన ఇలాంటి అనేక కేసుల్లో మరణశిక్ష విధించారు. ఈ శిక్ష పట్ల నేను సంతృప్తి చెందలేదు. మరణశిక్షను డిమాండ్ చేస్తున్నాం. మాకు న్యాయం కావాలి' అని అన్నారు.

సుప్రీంకోర్టులో రాహుల్‌కు బిగ్ రిలీఫ్

న్యూఢిల్లీ: కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ర్యాలీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ గతంలో దాఖలైన పరువునష్టం కేసులో ట్రయిల్ కోర్టు విచాచరణపై సుప్రీంకోర్టు సోమవారంనాడు స్టే విధించింది. రాహుల్ గాంధీ 2019లో జారా?ఒడ్‌లోని చైబాస నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ అమిత్‌షా "మర్డరర్"గా పేర్కొన్నారని ఆరోపిస్తూ బీజేపీ కార్యకర్త నవీన్ ఝూ ఈ పరువునష్టం కేసు వేశారు. రాహుల్ వ్యాఖ్యలు అమిత్‌షా గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. తొలుత ట్రయిల్ కోర్టులో దీనిపై విచారణ జరుగగా, దానిని కొట్టివేయాలని జారా?ఒడ్ హైకోర్టును రాహుల్ కోరారు. అయితే ఆయన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చడంతో దానిని సవాలు చేస్తూ సుప్రీంకోర్టును రాహుల్ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాతో కూడిన సుప్రీం ధర్మాసనం ట్రయిల్ కోర్ట్ విచారణపై స్టే విధించింది. రాహుల్ అప్పీల్‌పై సమాధానం తెలియజేయాలని జారా?ఒడ్ ప్రభుత్వానికి, నవీన్ ఝూకు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. రాహుల్ తరపున సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. బాధిత వ్యక్తి మాత్రమే పరువునష్టం కేసు వేయాలని, ప్రాక్సీ పార్టీ ద్వారా ఫిర్యాదు చేయలేమని గతంలో న్యాయస్థానాలు అనేక తీర్పులు ఇచ్చాయని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

ట్రంప్ ప్రమాణంలో హౌడీ మోడీ ట్రూప్

న్యూయార్క్ : అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్..మంగళవారం రెండోసారి ప్రమాణ స్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. అధ్యక్ష ప్రారంభోత్సవం కార్యక్రమంలో క్యాపిటల్ హిల్ వెస్ట్ ఫ్రంట్ నుంచి వైట్ హౌస్ వరకు ఇనాగరేషన్ పరేడ్ జరగనుంది. ఈసారి అమెరికాలో ప్రమాదకర స్థాయిలో వీస్తున్న శీతల ఉష్ణోగ్రతల కారణంగా వాషింగ్టన్ మెట్రోపై ఇండోర్ స్టేడియంలో ఈ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టెక్సాస్‌కు చెందిన ఇండో-అమెరికన్ సంతతికి చెందిన 30 మంది పురుషులు, మహిళలు కలిగిన 'శివం ధోల్ టాషా గ్రూప్' ప్రదర్శన ఇవ్వనుంది. టెక్సాస్‌కు చెందిన పెర్కషన్ గ్రూప్ ఇది. దీనిని కోట్లాది మంది వీక్షించనున్నారు. అమెరికాలో హై-ఎనర్జీ భారతీయ సాంప్రదాయ డ్రమ్ బృందం ఇంత గొప్ప వేదికపై ప్రదర్శించడం ఇదే మొదటిసారి. శివమ్ ధోల్ తాషా పాఠక్ సాంప్రదాయ మతపరమైన కార్యక్రమాలకు అతీతంగా ప్రదర్శనలు ఇస్తుంది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా పలు చోట్ల ఇది ఖ్యాతిని పొందింది. ధోల్ తాషా డైనమిక్ మ్యూజిక్‌ని ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను పరిచయం చేసింది. గతంలో ఆఫ్రికన్, జపనీస్ పెర్కషనిస్ట్‌లతో సహకారం, ఔఃం ? ఔఊఒ గేమ్‌ల కోసం హాఫ్‌టైమ్ షోలు, హౌడీ మోడీ ఈవెంట్, ఎఅఅ ౨20 వరల్డ్ కప్ ప్రారంభ వేడుకలకు ప్రదర్శనలు ఇచ్చింది. భారత్ ? యుఎస్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అద్దంపట్టేలా 2019లో హ్యూస్టన్‌లో జరిగిన హౌడీ మోడీ ఈవెంట్‌లో ఈ బృందం కూడా ప్రదర్శన ఇచ్చింది. మోడీ, ట్రంప్‌లు అరేనాలోకి ప్రవేశించినప్పుడు ఈ బృందం అద్భుతమైన స్వాగతం పలికింది.

సర్వే ఆధారంగానే రేషన్ కార్డులు

-మొదటిపేజీ తరువాయి

అయితే అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలని, అనవసరంగా ప్రజాధనం దుర్వినియోగం చేసేలా కేవలం కులగణన సర్వేపై ఆధారపడవద్దన్న సూచనలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. మరి ఈ ప్రక్రియ సజావుగా సాగుతుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

గ్రామ సభల్లో ఎంపిక

ఈ నెల 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రారంభమవుతాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా అమలుచేస్తున్నామన్నారు. వ్యవసాయ భూములు ఉన్న ప్రతి రైతుకు ఎకరానికి రూ.12,000, భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12,000 ఆర్థికసాయం అందజేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.గ్రామసభలలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, ఇందులో ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో రూపొందించకుండా, గ్రామసభలలోనే ఖరారు చేస్తామన్నారు. ఎర్రుపాలెంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామన్నారు. చెరువులు, అడవులను రక్షిస్తూ ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ఇంకా ఎలాంటి జాబితాలు తయారు కాలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల జాబితా గ్రామాల్లోనే

తయారవుతుందని పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడులో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భట్టి విక్రమార్క ప్రారభించారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని భట్టి హామీ ఇచ్చారు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ప్రజలందరి సమక్షంలోనే నిష్పక్షపాతంగా, పారదర్శకంగా రేషన్ కార్డుల లబ్ధిదారులను ఎంపిక చేస్తారని చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభలలో నిష్పక్షపాతంగా ఎంపిక చేస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.తెలంగాణలో మరోసారి రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రజాపాలన ద్వారా ప్రభుత్వం దరఖాస్తులను తీసుకున్నప్పటికీ? వాటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే ఇటీవలే నిర్వహించిన కుటుంబ సర్వే ఆధారంగా? రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించినట్లు సర్కార్ ప్రకటించింది. ఈ సర్వే ఆధారంగానే ప్రాథమిక జాబితాలను సిద్ధం చేసింది. వీటిని పౌరసరఫరాల శాఖ గ్రామాల వారీగా విభజించి విడుదల చేసింది.ప్రాథమిక జాబితాలు విడుదల కావటంతో గ్రామాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. చాలాసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ తమ పేర్లు లేదని పలువురు వాపోతున్నారు. తమకు అన్ని అర్హతలు ఉన్నాయని? అయినా తమ పేర్లు లేదని చెబుతున్నారు. కొత్త రేషన్ కార్డు జాబితాలు రావటంతో ప్రజల్లో అనేక అపోహాలు నెలకొన్నాయి. అయితే వీటిపై సర్కార్ క్లారిటీ ఇచ్చింది. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని స్పష్టం చేసింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను జారీ చేస్తామని చెప్పింది.

రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధ్యయన కమిటీ..

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితులను అధ్యయనం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు నివేదిక అందిస్తుందని తెలిపారు. రెండు వారాల పాటు విస్తృతంగా పర్యటించిన అనంతరం, రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధాన కారణాలతో పాటు గత ఏడాది వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదికను రూపుదిద్దుతుందని కేటీఆర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్న, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఏడాది పాలనలో రైతు ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇది ఆందోళనకర పరిస్థితి అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని కూడా దాటకపోవడం, గతంలో అందిన రైతుబంధును ఆపివేయడం, ఇస్తామన్న 15 వేల రూపాయల రైతు భరోసా సైతం రద్దు చేయడం వంటి ముఖ్యమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని తెలిపారు. అలాగే, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ కారణంగా రైతులు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్ర వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతిందని విమర్శించారు. రైతన్నలను,

వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దిక్కులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలన్న ఉద్దేశంతో ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు. 10 సంవత్సరాల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ప్రయత్నిస్తుందని అన్నారు. విస్తృత అధ్యయనం అనంతరం, పార్టీ తరఫున రూపొందించే నివేదికను ప్రభుత్వానికి అందజేసి, రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతు సమస్యలపై, వారికి ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

కమిటీ సభ్యులు:

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కమిటీలో, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగు రామన్న, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు ఎంసీ కోటిరెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ సభ్యులుగా ఉన్నారు.

ఆర్థికంగా ఆర్టీసీ నిలదొక్కే యత్నం

హైదరాబాద్ : తెలంగాణలో బస్సుల్లో ప్రయాణించేవారి సంఖ్య బాగా పెరిగింది. దీంతో బస్టాండ్లు రద్దీగా మారుతున్నాయి. అటు మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. బస్టాండ్లు, బస్ డిపోలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. అందుకోసం భారీగా నిధులు కేటాయించింది.రాష్ట్రంలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం, బస్ స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి ఇచ్చింది. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. కొత్త డిపోలు, బస్ స్టేషన్‌లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. రద్దీకి అనుగుణంగా బస్టాండ్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

1.పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లిలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయిస్తూ బోర్డు అనుమతులు ఇచ్చింది.

2.ములుగు జిల్లా ఏటూరునాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.6.28 కోట్లు కేటాయిస్తూ అనుమతులు వచ్చాయి.

3.ములుగు జిల్లా ములుగులో కొత్త బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 5.11 కోట్లు కేటాయిస్తూ బోర్డు అనుమతులు ఇచ్చింది.

4.సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో కొత్త బస్ స్టేషన్ కోసం రూ. 3.75 కోట్లు కేటాయిస్తూ.. ఆర్టీసీ బోర్డు నిర్ణయం తీసుకుంది.

5.ఖమ్మం జిల్లా మధిరలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం.. రూ.10.00 కోట్లు కేటాయించారు.

6. ములుగు జిల్లా మంగపేటలో కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 51.00 లక్షలు కేటాయిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది.

7.పెద్దపల్లి జిల్లా మంథని బస్ స్టేషన్ విస్తరణ కోసం

రూ.95.00 లక్షలు కేటాయిస్తూ.. అనుమతులు వచ్చాయి.

8. సూర్యాపేట జిల్లా కోదాడ వద్ద ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం.. రూ. 17.95 కోట్లు కేటాయిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది.

9. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం, రాబోయే సరస్వతి పుష్కరాల దృష్ట్యా.. ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది.

. రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు.. ప్రస్తుతమున్న 97 డిపోలు, బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యాఖ్యానించారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని.. అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు.. ఉన్నవాటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు.'రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఒకవైపు కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నాం. అదే సమయంలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాం. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్ల పనులు త్వరతిగతిన పూర్తి చేయాలి. దీనికి సంబంధించి ఇప్పటికే ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు ఇచ్చాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

ప్రపంచ దేశాలు రాష్ట్రం వైపు తలెత్తి చూసే సమయం ఆసన్నమైంది

-మొదటిపేజీ తరువాయి

నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ కుందూరు, తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) వ్యవస్థాపక అధ్యక్షులు బండ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సింగపూర్ తెలుగు ప్రజల సమక్షంలో ఆహ్వానించారు. ముందుగా సీఎం రేవంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనతో, స్వాగత గీతంతో ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో పలు రంగాలలో చేస్తున్న అభివృద్ధిని, తెలంగాణ ఔన్నత్యాన్ని భావితరాలకు అందించే ప్రణాళికను, ప్రపంచ దేశాలు రాష్ట్రం వైపు తలెత్తి చూసే సమయం ఆసన్నమైందని తెలిపారు. దానికి విదేశాలలో నివసిస్తున్న తెలంగాణ, తెలుగు ప్రజల సహాయ సహకారాలు ఉండాలని చెప్పారు. ఆ తర్వాత ఐటీ మంత్రి శ్రీధర్ బాబు డిజిటల్ రంగంలో చేస్తున్న అభివృద్ధిని వివరించారు. సీఎం రేవంత్‌కు ఘనంగా సత్కారం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర సభ్యులు అతిథిలు అందరినీ తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) కమిటీ, సాంస్కృతిక కళాసారధి అధ్యక్షుడు కవుటూరు రత్నకుమార్, జీఐఐఎస్ ఛైర్మన్ అతుల్ తెముర్ణికల్ ఘనంగా సత్కరించారు.

అంతకు ముందు తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) అధ్యక్షులు గడప రమేశ్ స్వాగత ప్రసంగంతో తెలంగాణ కల్చరల్ సొసైటీ స్థాపన, తెలుగు సంప్రదాయాలు, ఆచారాలు, ఆధ్యాత్మిక తత్వాలను భావితరాలకు అందించే కృషిలో సొసైటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ మీద ప్రేమను చూపించడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఇతర సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా తెలంగాణ కల్చరల్ సొసైటీ వెన్నంటి ముందుండి నడిపించి, తమ సహాయ సహకారాలను ఎల్లవేళల అందించే వ్యవస్థాపక అధ్యక్షులు బండ మాధవ రెడ్డి, పూర్వ అధ్యక్షులు నీలం మహేందర్, ఎన్?ఆర్?ఐ సెల్ మంద భీంరెడ్డి, జీఐఏ గ్లోబల్ ఛైర్మన్ కల్వల విశ్వేశ్వర్ రెడ్డి, జీఐఐఎస్ ఛైర్మన్ అతుల్ తెముర్ణికల్, సాంస్కృతిక కళాసారధి అధ్యక్షుడు కవుటూరు రత్నకుమార్, కార్యక్రమానికి సహకరించిన బసిక శ్రీకాంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. 2025 క్యాలెండర్(సింగపూర్ కాలమానం ప్రకారం)ను అందరికీ పంపిణీ చేశారు. అనంతరం మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు.

ఢిల్లీకి బిల్లుల ఫిర్యాదులు

హైదరాబాద్ : అసలే కాంగ్రెస్ పార్టీ. అందరూ సీఎం క్యాండిడేట్లే. అధికారం ఉన్నా..అపోజిషన్‌లో ఉన్నా ఎవరి దారి వాళ్లదే. హస్తం పార్టీలో ఇదంతా కామన్. కాకపోతే ఇప్పుడు అధికారంలో ఉండటంతో ప్రతీ ఇష్యూ పెద్దగా కనిపిస్తోందట. అయితే అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా అని చెప్పుకునే ప్రభుత్వ, పార్టీ పెద్దలు..తెలంగాణ క్యాబినెట్‌లో మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఉందంటూ పదే పదే స్టేట్మెంట్లు ఇస్తున్నారు. అయితే తమ పరిస్థితి ఏ మాత్రం బాలేదంటున్నారట కొందరు అమాత్యులు.ప్రధానంగా తమ శాఖల ద్వారా ఎమర్జెన్సీగా చేసే పనులకు కూడా బిల్లులు క్లియర్ కావడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. దీంతో శాఖల రివ్యూలు చేసినప్పుడు మంత్రులకు ఇదే పెద్ద సమస్యగా మారుతోందట. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా..ఆర్థికశాఖ మంత్రికి స్వేచ్ఛ ఉంది..ఆయన్నే అడగాలంటూ సమాధానం దాటవేస్తున్నారట. దీంతో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి లాగా తయారైందట. ఖజానాలో నిధులు లేక ఎవరికి బిల్లులు ఇస్తే ఏమవుతుందోనని ఆందోళనలో ఆర్థిక శాఖ అధికారులు డైలమాలో ఉన్నారట.ఏఐసీసీ ఆఫీస్ ఓపెనింగ్ సందర్భంగా హస్తిన వెళ్లిన నేతలు నేరుగా పార్టీ పెద్దల దగ్గర పంచాయితీ పెట్టారట. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా సమావేశమైన తెలంగాణ మంత్రులు, ముఖ్యనేతలు..బిల్లులు పెండింగ్‌లో ఉండటంపై వివరించారట. ప్రభుత్వంలో కొన్ని శాఖల బిల్లులు క్లియర్ అవుతున్నప్పటికీ..మిగిలిన శాఖల్లో మాత్రం ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదు చేశారట మంత్రులు. బిల్లుల చెల్లింపు ఆలస్యంతో తాము ఫేస్ చేస్తున్న సమస్యలపై కేసీ వేణుగోపాల్‌తో మొర పెట్టుకున్నారట.తెలంగాణ మంత్రులకు ఎదురైన పరిస్థితి గతంలో కర్నాటక సర్కారులో కూడా వచ్చిందట. అక్కడ కూడా కొన్ని శాఖలకు సంబంధించిన బిల్లులు క్లియర్ చేసి..మిగతా శాఖల బిల్లులు పెండింగ్‌లో పెట్టారట. ఆ రాష్ట్ర మంత్రులు కూడా ఢిల్లీకి వెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అక్కడ మధ్యేమార్గంగా ప్రతీశాఖకు ప్రతీ నెల కొంత అమౌంట్ రిలీజ్ చేయాలని..ఆయా శాఖల బిల్లులు సంబంధిత మంత్రుల ఆమోదంతోనే క్లియర్ చేయాలనే కండీషన్ తీసుకొచ్చారట. సేమ్ అలాంటి విధానాన్ని తెలంగాణలో తీసుకురావాలని ..మంత్రులకు బిల్లులు రిలీజ్ చేయాలని సూచించారట కేసీ వేణుగోపాల్. బిల్లుల కోసం అధిష్టానం పెద్దకు మొర పెట్టుకున్న తెలంగాణ మంత్రులు కష్టాలు ఎంతవరకు పరిష్కారం అవుతాయో చూడాలి మరి.

జ్యూరిచ్‌లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికారులు ఉన్నారు. ఇవాళ పెట్టుబడిదారులతో చంద్రబాబు బృందం సమావేశం కానుంది.

ప్రజావాణికి (87) ఫిర్యాదులు

ఇబ్రహీంపట్నం, జనవరి. 20(తెలంగాణగీతం) : సోమవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (87) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ%-% 38, ప్రజాపాలన దరఖాస్తులు %-% 10, పిడి హౌసింగ్-9, మొత్తం 87 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21 నుండి నిర్వహించే గ్రామసభల గురించి మున్సిపాలిటీల వార్డుల్లో, గ్రామ పంచాయతీలలో ముందుగా ప్రజలకు తెలిసే విధంగా టామ్ టామ్ వేయించాలని సూచించారు. ఏమైన సమస్యలు ఎదురైతే సమాచారం అందించడానికి సంబంధిత శాఖల పరిధిలో కంట్రోల్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని అన్నారు. సంబంధితల శాఖలకు వచ్చిన సమస్యల సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి అందించినట్లయితే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయుటకు వీలవుతుందని తెలిపారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు:కలెక్టర్

ఇబ్రహీంపట్నం20,జనవరి(తెలంగాణ గీతం): గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల పై సోమవారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, సీఈఓ కృష్ణ రెడ్డి ,ఆర్ డి ఓ లు,తహసీల్దార్ లు, వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లై, ఎంపిడిఒలు, వ్యవసాయ అధికారులు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్ లతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని అన్నారు. గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని, ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పుల కై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని, గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఇంకా మిగిలిన ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి, గ్రామ సభలో దరఖాస్తులను స్వీకరించేటప్పుడు కుటుంబ యజమాని నంబర్, పేర్లు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలి. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకోవచ్చని, రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్ లో నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని అన్నారు.

దరఖాస్తులకు మరో చాన్స్

కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం స్వీకరణ

నేటి నుంచి జరిగే గ్రామసభల్లోనూ దరఖాస్తుల స్వీకర.

ఆత్మీయ భరోసా సొమ్ము మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ

కలెక్టర్లకు సీఎస్ ఉత్తర్వులు

రంగారెడ్డి20,జనవరి(తెలంగాణగీతం) కొత్త రేషన్ కార్డులు, ఇంది రమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించింది.నేటి నుంచి 24 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే గ్రామసభల్లోనూ ఈ మేరకు దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధిం చిన మార్గదర్శకాలతో ఓ సర్క్యుల 5ను పంపాను. దాని ప్రకారం గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్ల చేర్పు కోసం దరఖాస్తులు స్వీకరించాల్సి ఉంటుంది. అదే విధంగా ఒక కుటుంబం నుంచి వేరు పడుతున్న బటుంబాలకు కొత్త కార్డులి చ్చేందుకు కూడా దరఖాస్తులు తీసుకోవాలి. కుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యు వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం,మొబైల్ నంబర్, చిరునామా తదితర వివరాలను సేకరించాలి, అదేవిధంగా ప్రజాపాలన సేవా కేంద్రాలు. మీసేవ కేంద్రాల నుంచి వచ్చే దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకో వాలి. ఇక ఇప్పటికి వచ్చిన 1.36 కోట్ల మందికి సంబందించిన 41.25 లక్షల కుటుంబాల దరఖాస్తుల పరిశీలనను పూర్తి చేయాలి.కుంగ ణనలో భాగంగా కార్డు లేదని సమాచారం ఇచ్చిన వారి వివరాలను కూడా పరిశీలించాలి.. వీటికి తోడు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తు లను కూడా పరిశీలించిన తర్వాతే లబ్దిదారుల జాబితాను ఖరారు చేయాల్సి ఉంటుందని సర్క్యులర్లో స్పష్టం చేశారు. గ్రామసభల్లో ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. ఇందిరమ్మ ఇళ్లకు కూడా గ్రామసభల్లో దరఖాస్తులు వస్తే తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. ఇప్పటికీ రాష్ట్రంలో పక్కాఇళ్లు లేని వారి వివరాలను కలెక్టర్లు, ఎంపీ డీవోలు, మున్సిపల్ కమిషనర్ల లాగిన్లో ఆందుబాటులో ఉంచామని, వాటి పరిశీలన వెంటనే పూర్తి చేయాలని సర్క్యులర్లో సూచించారు. రేషన్ కార్డుల తరహాలోనే దరఖాస్తుదారులు అన్ని వివరాలను గ్రామ సభల్లో నమోదు. చేసుకోవాలని, ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా వచ్చే దరఖాస్తులను కూడా పరిగణన లోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను మదింపు చేయడం, ఇప్పటివరకు దరఖాస్తులు చేసు కోలేని వారి నుంచి దరఖాస్తులు తీసుకోవడం, ఇందుకు సంబంధించి ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధంగా గ్రామసభలు నిర్వహిం చాలని సూచించారు. ఆ పంచాయతీల్లోనూ ఆత్మీయ భరోసా భూమి లేని పేదల కుటుంబాలకు ఇచ్చే ఇంది రమ్మ అత్మీయ భరోసా సాయాన్ని ఆ కుటుం బంలోని మహిళల బ్యాంకు ఖాతాకు జమ చేయాలని సీఎస్ తెలిపారు. ఇందుకు సంబం ధించిన నిబంధనలను ఇప్పటికీ కలెక్టర్లకు డీఆర్వోలకు పంపామని పేర్కొన్నారు. ఆదే విధంగా 2023-24 సంవత్సరంలో మున్సిపా లిటీలు, కార్పొరేషన్లలో విలీనం అందిన 156 గ్రామ పంచాయతీల్లోనూ ఈ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని సర్క్యులర్ సీఎస్ స్పష్టం చేశారు.

నేటి నుండి గ్రామ సభలు

ఆర్డీఓ అనంత రెడ్డి

ఇబ్రహీంపట్నం20,జనవరి(తెలంగాణ గీతం) రాష్ట్ర ప్రభుత్వం,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు నేటి నుండి ఈ నెల 24వ తేదీ వరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అన్నీ గ్రామ పంచాయతీలల్లో నిర్వహించబడుతుందని ఇబ్రహీంపట్నం డివిజన్ ఆర్డీఓ అనంత రెడ్డి తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ప్రజలు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్డీఓ తెలిపారు.నేటి నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని అన్నారు.ఈ గ్రామ సభలను ప్రత్యేక అధికారుల అధ్యక్షతన నిర్వహించబడుతుందని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న "ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకాలు అమలో భాగంగా పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక చేయుట కొరకు ఈ సమావేశం ఉంటుందన్నారు.గ్రామ సభలో ప్రజల యొక్క సలహాలు మరియు సూచనలను స్వీకరించబడుతుందని,ఎవరైనా ఇప్పటివరకు దరఖాస్తులను చేయని వారు ఉంటే ఈ గ్రామ సభలో అధికారులకు ఇవ్వాలని ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ప్రజలను ఆర్డీఓ కోరారు.

పిఆర్ టి యు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఐడి కార్డులు అందజేత

యాదాద్రి భువనగిరి నారాయణపూర్ మండల ఉపాధ్యాయులకు ఐడి కార్ద్స్ పంపిణీ కార్యక్రమం శనివారం నాడు %ూ=ుఖ ూ% నారాయణపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి ఐడి కార్డులను %ూ=ుఖ ూ% రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి గారి చేతుల మీదుగా ఉపాధ్యాయులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి,యాదాద్రి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతుల మధుసూదన్,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆనంద్,ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు కోమటిరెడ్డి నర్సింహా రెడ్డి, మాజీ అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్,నారాయణపూర్ మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉదయ, వేణుగోపాల్ ,సురేందర్ రెడ్డి ఉష, %ూ=ుఖ ూ% నారాయణపూర్ మండల శాఖ అధ్యక్షులు నంద్యాల చలపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోర్నాల రాము,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కాలం అనిల్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర జిల్లా మండల బాధ్యుల,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరం బంజారా భవన్ కు భూమి కేటాయించాలి

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం

యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిర్,బంజారా భవన్ కు 2 ఎకరాల భూమి కేటాయించలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కరెంటోతూ బిక్షపతి నాయక్,మండల కాంగ్రెస్ నాయకులు కరెంటోతూ శ్రీరామ్ నాయక్ సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.గతంలో సేవాలాల్ జయంతి సందర్భంగా మందిరం,బంజారా భవన్ కు భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కు గుర్తు చేశారు.మండలం లో 28 తండాలు.15000 వేల లంబాడా జనాభా ఉందని సేవాలాల్ గుడి కి,బంజారా భవన్ కు భూమి కేటాయింపు చేయాలనీ ఎమ్మెల్యే ను కోరారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి భూమి కేటాయింపునకు చర్యలు తీసుకోవలని కోరారు

నేషనల్ జ్యూరీకి ఎంపికైన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం యాదాద్రి భువనగిరి

సంస్థాన్ నారాయణపురం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు,ఈ విద్యా సంవత్సరం రాష్ట్రము నుండీ నేషనల్ జ్యూరీ కి ఎంపికైన సందర్భంగా ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం కు నారాయణపురం రైతు వేదికలో జగిన బంజారా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంలో హార్టికల్చర్ రాష్ట్ర డైరెక్టర్ ప్రేమ్ సింగ్,గిరిజన ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ సురేష్, అసోసియేషన్ నాయకులు కరంటోతు సురేష్ నాయక్,ఆన్గోత్ మధు నాయక్,కేలోతు మోహన్ నాయక్,అంగోత్ శంకర్ కుమార్ నాయక్ ,బన్సీలాల్,జగ్రాం నాయక్,బాగ్య నాయక్,తులసిరామ్ నాయక్ తదితరులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.చిన్న వయస్సులో లచ్చీరాం సోషల్ సర్వీసులోనూ,ఉపాధ్యాయ వృత్తిలో మరియు సంఘం పరంగా అందించిన సేవలలో మంచి గుర్తింపును సంపాదించుకోవడం బంజారా జాతికి గర్వకారణమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగస్తులు మరియు రిటైర్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.